# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

ఏప్రియల్- 2017 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


## ప్రత్యక్షతలు

యేసు ప్రభువు మరణించకముందే తాను బ్రతికివున్నప్పుడే ఈ మాటలన్నిటిని వివరించాడు. నన్ను ఈ ప్రజలంతా సిలువకు అప్పగిస్తారు. కొరడా దెబ్బలు కొడతారు, ప్రజలంతా నామీద ఉమ్మి వేస్తారు. ఐదురొట్టెలు రెండు చేపలను ఐదువేలమందికి పంచిపెట్టాను కదా! ఆ రొట్టెలు తిన్న వారంతా అవే చేతులతో రాళ్ళుపట్టుకొని నన్ను కొడతారు. అని మరణించకముందే ప్రవచనాత్మకంగా చెప్పాడు. ప్రభువు చెప్పినట్లుగా అలాగే జరిగింది. యేసుప్రభువు వద్ద రొట్టెలు తిన్నవారే రాళ్ళు తీసుకొని కొట్టారు. ఇతనిలో ఏ దోషము లేదు. ఇతనిని నేను సిలువకు వేయను, ఇతను మరణానికి తగిన నేరము ఏదియు చేయలేదని పిలాతు అంటే యేసు ప్రభువు పెట్టిన రొట్టెలు తిన్నవాళ్ళు, యేసుప్రభువు ద్వారా స్వస్థతలు పొందినవారు, వ్యాధులనుండి బాగుపడినవారు యేసును సిలువకు వేసి చంపండి అని కేకలు వేసారు. చివరికి వారి కేకలే గెలిచాయి. యేసుప్రభువును సిలువకు అప్పగించారు. అప్పగింపబడక ముందే యేసుప్రభువు నన్ను సిలువకు వేస్తారు, 39 కొరడా దెబ్బలు కొడతారు, నన్ను గొల్గొతా కొండమీద ఇద్దరు దొంగల మధ్యలో వ్రేలాడదీస్తారని జరగబోయే సంగతులన్నిటిని ముందుగానే తన శిష్యులకు తెలియజేసాడు.

అంతేకాదు నేను మరణించి మూడవ దినమున తిరిగి లేస్తానని కూడా చెప్పాడు. ప్రభువు చెప్తున్న మాటలు ఆరోజు ఎవరికి అర్థం కాలేదు. ఏది ఏమైనప్పటికి ఆయన చెప్పినట్లుగానే ఆదివారము పునరుత్థానుడై తిరిగి లేచాడు.

నేను మరణించి మూడవ దినమున లేస్తానని చెప్పినప్పుడు ఎవరు నమ్మిన నమ్మక పోయిన శిష్యులు నమ్మాలా? లేదా? ఎవరు నమ్మిన నమ్మకపోయిన యేసుప్రభువుతో గడిపినవారు, ఆయనతో రొట్టెలు తిన్నవారు, ఆయన వెంటే తిరిగిన 12మంది శిష్యులు మూడవదినమున ఆయన పునరుత్థానుడై తిరిగి లేస్తాడని నమ్మలేదు. నమ్మినట్లయితే ఆదివారం ఉదయం సమాధి దగ్గరకు వచ్చి కావలి కాసేవారు. ఆదివారంరోజు వచ్చి సమాధి దగ్గర వేచి చూసేవారు. అసలు అలాంటి ఆలోచనే లేదు. ఆదివారం ఇంటివద్ద వున్నారు. కారణం యేసుప్రభువు చెప్పిన మాటలమీద వారికి నమ్మకం లేదు.

**ఆదివారమున ఇంకను చీకటిగా ఉన్నప్పుడు మగ్దలేనే మరియ పెందలకడ సమాధియొద్దకు వచ్చి, సమాధిమీద ఉండిన రాయి తీయబడియుండుట చూచెను. గనుక ఆమె పరుగెత్తుకొని సీమోను పేతురు నొద్దకును యేసుప్రేమించిన ఆ మరియొక శిష్యుని యొద్దకును వచ్చి ప్రభువును సమాధిలో నుండి యెత్తికొని పోయిరి, ఆయనను ఎక్కడ ఉంచిరో యెరుగమని చెప్పెను. కాబట్టి పేతురును ఆ శిష్యుడును బయలుదేరి సమాధి యొద్దకు వచ్చిరి. వారిద్దరును కూడి పరుగెత్తుచుండగా, ఆ శిష్యుడు పేతురు కంటే త్వరగా పరుగెత్తి సమాధి యొద్దకు వచ్చి. వంగి నారబట్టలు పడియుండుట చూచెను గాని అతడు సమాధిలో ప్రవేశింపలేదు. అంతట సీమోను పేతురును అతని వెంబడి వచ్చి, సమాధిలో ప్రవేశించి, నారబట్టలు పడియుండుటయు, ఆయన తల రుమాలు నారబట్టల యొద్ద ఉండక వేరుగా ఒకచోట చుట్టిపెట్టి యుండుటయు చూచెను. అప్పుడు మొదట సమాధి యొద్దకు వచ్చిన ఆ శిష్యుడు లోపలికి పోయి చూచి నమ్మెను. ఆయన మృతులలోనుండి లేచుట అగత్యమను లేఖనమును వారింకను గ్రహింపరైరి. అంతట ఆ శిష్యులు తిరిగి తమవారి యొద్దకు వెల్లిపోయిరి. యోహాను 20:10**

ఒక స్త్రీ మాత్రం ఆదివారము రోజు ఉదయకాలం లేచి సుగంధద్రవ్యాలను చేత పట్టుకొని యేసుప్రభువు సమాధి దగ్గరకు వచ్చింది. ఆమె పేరు మగ్దలేనె మరియ. యేసుప్రభువు శిష్యులేమో ఇంటివద్ద వున్నారు అయితే ఈ మరియ మాత్రం యేసుప్రభువుకు సుగంధద్రవ్యాలు పూయడానికి సమాధి దగ్గరకు వచ్చింది. సమాధిదగ్గరకు రాగానే సమాధిని చూసింది. సమాధిమీద ఉన్నరాయి దొర్లించబడి సమాధిలో ఉండవలసిన దేహము కనిపించడము లేదు. ఆమె ఆశ్చర్యపడి సమాధి వద్ద నుండి పరుగెత్తడం ప్రారంభించింది.

శిష్యులందరిలో పెద్దవాడైన పేతురు దగ్గరకు మరియు యేసుప్రభువు ప్రేమించిన శిష్యుని దగ్గరకు వెళ్లింది. ఇదిగో నేను ఉదయకాలమేలేచి సమాధియొద్దకు వెళ్లాను సమాధిమీద అడ్డుగా వున్నరాయి దొర్లించబడివుంది. సమాధిలో యేసు ప్రభువు దేహము లేదు అనే మాటలు శిష్యులకు తెలిపింది. వెంటనే శిష్యులు ఇద్దరు

ఒకరి మొహాలు ఒకరు చూసుకొని ఈ స్త్రీ చెప్పిన మాటలు వాస్తవమా కాదా! చూద్దాం పదా అని ఇద్దరు సమాధి వద్దకు పరుగెత్తడం ప్రారంభించారు. ఇద్దరు పరుగెత్తుతున్నారు. అయితే ఇద్దరు పరుగెత్తుతున్నప్పుడు యేసుప్రభువు ప్రేమించిన శిష్యుడు పేతురు కంటే ముందుగా పరుగెత్తుతున్నాడు. పేతురు వయస్సులో పెద్దవాడు, ఆయాసం వస్తుంది. యోహాను మంచి ఆరోగ్యం గలవాడు పేతురు కంటే ముందుగా పరుగెత్తాడు. యేసుప్రభువు సమాధిమీద పెద్దరాయి ఉండాలి. రోమా సైనికులు ఆ సమాధికి ముద్రవేసారు. ఆ సమాధిని తెరచే అధికారం ఎవరికి లేదు. సంకెళ్లు ఏమైనాయి? కావలివారు ఏమైనారు? సమాధి తెరువబడింది? అసలు ఏమి జరిగింది? అని ఆతురత గలవాడై ఇద్దరిలో యేసు ప్రేమించిన శిష్యుడు ముందుగా పరుగెత్తి సమాధి దగ్గరకు వెళ్లి తొంగి చూస్తున్నాడు. యేసు ప్రభువు శరీరము కన్పించడం లేదు. అలా చూస్తూనే వున్నాడు అంతలో పేతురు పరుగెత్తుకొనివచ్చి నేరుగా సమాధిలోనికి వెళ్ళాడు. ముందు పరుగెత్తివచ్చిన శిష్యుడు అలాగే ఉన్నాడు కాని వేనుకనుండి వచ్చిన పేతురు లోనికి వెళ్ళాడు. యేసుప్రభువు చనిపోయినప్పుడు యూదుల ఆచారం ప్రకారంగా ఆయనకు ప్రేతవస్త్రాలు చుట్టారు. యేసు ప్రభువు దేహాన్ని తల మొదలుకొని కాళ్లవరకు మొత్తం సన్ననారబట్టలు చుట్టారు. ఎప్పుడైతే యేసుప్రభువు పుణరుత్థానుడై లేచాడో ఇప్పుడు ఆ ప్రేతవస్త్రాలను చక్కగా మడచి ఒకప్రక్కన పెట్టి వుండడం, యేసుప్రభువు సమాధిలో లేకపోవడం ఈ దృశ్యాన్ని పేతురు చూసాడు. తర్వాత వెనుక నిలబడిన యేసుప్రభువు ప్రేమించిన శిష్యుడు కూడా సమాధి లోనికి వచ్చాడు. వీరిద్దరు అంతా చూసారు, మొదట చూసిన మగ్దలేనే మరియ కూడా పరుగెత్తుతూ వచ్చింది. శిష్యులిద్దరు తిరిగి వెనుకకు వెళ్లిపోతున్నారు. ఈ మరియ మాత్రం అక్కడే యేసుప్రభువు సమాధివద్ద కూర్చుంది. యేసుప్రభువు శిష్యులు ఇద్దరు వెళ్లిపోయారు. మగ్దలేనె మరియ మాత్రం సమాధియొద్ద అలాగే వుండి సమాధిలోనికి తొంగి చూసింది. నేను ఎందుకు ఈ సమాధివద్దనే ఉండాలి? అని వారితోపాటు వెళ్లిపోకుండా ఆ సమాధి దగ్గరనే కూర్చొని ఏడుస్తూ సమాధిలోనికి చూస్తున్నది. ఆమె ఏడుస్తూ చూస్తున్న సమయంలో ఒక అద్భుతమైన ప్రత్యక్షత ఆమెకు కలిగింది.

సమాధి ద్వారం దగ్గర ఏడుస్తూ వుంది. యేసుప్రభువు శరీరాన్ని పెట్టిన సమాధిలో తల వద్ద కాళ్లుపెట్టిన స్థలంలో ఇద్దరు దేవదూతలను తన కళ్లారా చూసింది. యేసుప్రభువు యొక్క శిశ్యులు ఇద్దరు వచ్చారు. యేసుప్రభువు వస్త్రాలను, ఖాళి సమాధిని మాత్రమే చూసారు వెళ్లిపోయారు. కాని అక్కడే ఉన్న మగ్దలేనె మరియ లోనికి ప్రవేశించలేదు కాని, ఆమె ఏడుస్తూ కన్నీరు కారుస్తూ, నా ప్రభువు దేహము

ఎక్కడ వుంది? నా యేసు నన్ను బాగు చేసినవాడు, నన్ను స్వస్థపరచినవాడు, నాలో ఉన్న దయ్యాలను వెళ్లగొట్టి నా జీవితాన్ని బాగుచేసినవాడు, నా యేసు ఎక్కడ వున్నాడు? ఆయన చేసిన కార్యాలన్నిటిని తలస్తూ ఏడుస్తూ సమాధిలోనికి చూస్తుండగా తలవైపున ఒక దేవదూత, కాళ్లవైపున ఒక దేవదూతను చూసింది. ఆ దేవదూతలు ఆమెతో మాట్లాడడం ప్రారంభించారు.

**"అయితే మరియ సమాధి బయట నిలిచి యేడ్చుచుండెను. ఆమె ఏడ్చుచు సమాధిలో వంగి చూడగా తెల్లని వస్త్రములు ధరించిన యిద్దరు దేవదూతలు యేసు దేహము ఉంచబడిన స్థలములో తలవైపున ఒకడును కాళ్ళవైపున ఒకడును కూర్చుండుట కనబడెను. వారు, అమ్మా యెందుకు ఏడ్చుచున్నావని ఆమెను అడుగగా ఆమె- నా ప్రభువును ఎవరో యెత్తికొని పోయిరి, ఆయనను ఎక్కడ ఉంచిరో నాకు తెలియదని చెప్పెను. ఆమె యీ మాట చెప్పి వెనుకతట్టు తిరిగి యేసు నిలిచియుండుట చూచెను గాని ఆయన యేసు అని గుర్తు పట్టలేదు. యేసు- అమ్మా యెందుకు ఏడ్చుచున్నావు, ఎవనిని వెదకుచున్నావు? అని ఆమెను అడుగగా ఆమె ఆయన తోటమాలి అనుకొని- అయ్యా, నీవు ఆయనను మోసికొని పోయిన యెడల ఆయనను ఎక్కడ ఉంచితివో నాతో చెప్పుము, నేను ఆయనను ఎత్తికొని పోదునని చెప్పెను. యేసు ఆమెను చూచి- మరియా అని పిలిచెను. ఆమె ఆయనవైపు తిరిగి ఆయనను హెబ్రిభాషతో రబ్బూని అని పిలిచెను. ఆమాటకు బోధకుడని అర్థము. (యోహాను 20:11-16)"**

మరియ కన్నీరు కారుస్తూ ఏడుస్తుండగా విరిగి నలిగిన హృదయముతో రోధిస్తుండగా, దేవుడు చేసిన మేలులను తలస్తూ ఏడుస్తూ, కృతజ్ఞత కలిగి నా యేసు ఎక్కడ? అందరు వెళ్లిపోతూవుంటే ఆశతో ఆకలితో ఎదురు చూస్తున్న మరియను దేవధూతలు చూసి, అమ్మా! ఎందుకు ఏడుస్తున్నావు? అని అంటున్నారు.

నేనంటాను సమాధిలోనికి వచ్చిన పేతురుకు దేవదూత కన్పించలేదా? సమాధిలో యేసుప్రభువు ప్రేమించిన శిష్యునికి దేవదూత కన్పించలేదా? సమాధిలోనికి వెళ్లిన ఇద్దరికి దేవదూత కన్పించలేదు కాని ప్రభుకోసం ఆకలితో, తృష్ణతో దాహముతో సమాధిబయట ఏడుస్తూ రొమ్ము కొట్టుకుంటూ, నా ప్రభువు ఎక్కడ అని వెదుకుతున్న మరియకు ప్రత్యక్షత కలిగింది. ఆ దేవదూతలు పేతురుకు, యోహానుకు కన్పించలేవు కాని ఆ దేవదూతలు మగ్దలేనె మరియకు కన్పించాయి. కన్నీరు కారుస్తూ సమాధి దగ్గరవున్న మరియకు దేవదూతల ప్రత్యక్షత కలిగింది. దేవదూతల యొక్క స్వరం వింటుంది.

ప్రత్యక్షత కలిగినవారు గొప్పవారా? ప్రత్యక్షత లేనివారు గొప్పవారా? ప్రత్యక్షత కలిగిన మరియ గొప్పది. ఆమె సమాధి దగ్గర నిరీక్షణతో కూర్చొని ఏడుస్తూవుంటే దేవదూతల ప్రత్యక్షత మరియకు కలిగింది. దేవదూతలు మాట్లాడుతుండగా దేవదూతల

స్వరం వింటుంది. శిష్యులకు కన్పించని దేవదూతలు మరియకు కనిపించారు. ఆశగల ప్రాణమును తృప్తిపరచే దేవుడు.

ఎవరైతే హృదయపూర్వకంగా యేసుప్రభువును వెదికి వెదికి ఆయన దర్శనం చూడాలని, ఆయనతో నడవాలని, ఆయనతో బ్రతకాలని, ఆయనే నా ప్రాణం, నా సర్వం, జీవమని తీర్మాణం చేసుకొని యేసయ్యను హృదయపూర్వకంగా వెదుకుతారో వారికి ప్రత్యక్షతలు కలుగుతాయి. యేసుప్రభువు శిష్యులు ఆ దర్శనాన్ని చూడలేదు కాని మరియ దర్శనాన్ని చూసి దేవదూతతో మాట్లాడుతుంది. ఇదిగో నా యేసయ్య దేహాన్ని ఎవరో ఎత్తుకెళ్ళారు, అని మాట్లాడుతూనే వుంది ఆమె ఈ మాటలు చెప్పి వెనుక తట్టుకు తిరిగి యేసుప్రభువు నిలుచుని యుండుట చూసింది.

పుణరుత్థానుడైన యేసుప్రభువు, మరణపు ముళ్ళను విరిచిన మహిమా స్వరూపునిగా బయటకు వచ్చిన యేసు ఆమె వెనుక ఉన్నాడు. కాని ఆయన యేసు ప్రభువే అని గుర్తుపట్టలేకపోయింది. అమ్మా! ఎందుకు ఏడుస్తున్నావు? అని యేసుప్రభువు మరియను అడిగాడు. తోటమాలి అని అనుకొని యేసుప్రభువు దేహము ఏమైనా తీసావా? అని అడిగితే యేసుప్రభువు మరియా..... అని పిలిచాడు. ఎన్ని సార్లు యేసుప్రభువు పిలిచిన పిలుపు విన్నదో, ఆ స్వరము యొక్క మాధుర్యాన్ని గుర్తుపట్టి ఇది యేసుప్రభువు యొక్క స్వరము. ఇంత ఆప్యాయంగా ఈ ప్రపంచములో నన్ను పిలిచేవారు ఎవరు లేరు, ఇది నిజంగా యేసయ్య స్వరమేనని గుర్తుపట్టి "రబ్బూనీ" అని పిలిచింది.

ఇక్కడ మరియకు రెండు ప్రత్యక్షతలు కలిగాయి. మొదటిది దేవధూతలను చూసింది. రెండవది యేసుప్రభువు సమాధినుండి లేవగానే మొట్టమొదట చూసినది ఈ మగ్దలేనె మరియ. నేనంటాను మగ్దలేనె మరియ ఎంత ధన్యురాలు? అందరు చూసిన తర్వాత చూడడం పెద్దపని ఏంకాదు. ఎవరు చూడకముందు యేసుప్రభువు ప్రత్యక్షతను మొదట చూసినది. పుణరుత్థానం నుండి లేచిన యేసుప్రభువు యొక్క దర్శనాన్ని మొదట చూసిన స్త్రీ మగ్దలేనె మరియ.

ప్రియమైన దేవుని బిడ్డలారా! స్త్రీ అనగా సంఘమునకు సాదృష్యంగా ఉంది. సంఘానికి ప్రత్యక్షత కావాలి. ప్రత్యక్షత లేనిదే సంఘము కాదు. సమాధి దగ్గరకు వచ్చి ఖాలీ సమాధి దగ్గరకు వచ్చి చూసి వెళ్ళిపోయేవారు ఎంతోమంది ఈ లోకములో ఉన్నారు. యేసుప్రభువు యొక్క ఖాళీ సమాధి దగ్గరకు వచ్చి వట్టి చేతులతో వెళ్ళిపోయే క్రైస్తవులు ఎంతోమంది వున్నారు. ఆదివారం ఆరాధనకు వచ్చి ఆశీర్వాదాలు లేక ఒక తీర్మాణములేక వట్టి చేతులతో వెళ్ళిపోయే క్రైస్తవులు, ప్రభువు రాకడకు సిద్దపడని

క్రైస్తవులు ఎంతో మంది ఉన్నారు. అటు లోకముతో ఇటు సంఘముతో కలిసి గోడమీద పిల్లివలె భక్తిచేసేవారు ఎంతో మంది ఉన్నారు. అలా ఉన్నవారికి ఏ ప్రత్యక్షత కలుగదు. సంఘములో ఉన్న ప్రతి ఒక్కరు దర్శనం కలిగియుండాలి. ఆ సమాధి దగ్గర మరియకు రెండు దర్శనాలు కలిగాయి.

సంఘానికి రెండు ప్రత్యక్షతలు వుండాలి. మొదటిది దేవదూతల ప్రత్యక్షత రెండవది యేసును గూర్చిన ప్రత్యక్షత. ఆ దేవదూతలు ఎవరోకాదు ప్రతిష్టించబడిన దేవుని సేవకులకు సాదృష్యంగా వున్నారు. సేవకులు అంటే ఏమిటో తెలియని నీకు దేవుడంటే కూడా తెలియదు. అందుకే మనం దేవదూతల ప్రత్యక్షత పొంది సంఘము యొక్క ప్రత్యక్షత పొంది వుండాలి. అంటే సంఘానికి మొదట సేవకుని గూర్చిన ప్రత్యక్షత ఉండాలి. సేవకులు ఎవరు? ఎవరిని సేవకులు అంటారు? నిన్ను నరకానికి తీసుకెళ్ళడానికి సాతానుడు నీ ముందర నిలబడవలసిన అవసరం లేదు. ఒక సేవకుడు నిన్ను వక్రమార్గములో నడిపించి, అనుకూల ప్రసంగాలు చేసి చిటికెలో నిన్ను నరకానికి తీసుకెళ్ళగలడు. ఎందుకంటే నీవు విగ్రహారాధన చేయవను సంగతి సాతానుకు తెలుసు. నిన్ను ప్రసంగాలతోనే అబద్ద ఉపదేశాలతోనే మభ్యపెట్టి నిన్ను పాతాళానికి తీసుకెళ్ళడానికి అబద్ధబోధకులు ఎంతోమంది ఈ లోకములో లేకపోలేదు.

ఆ స్త్రీకి మొదట దేవదూతల ప్రత్యక్షత కలిగినది. దేవదూతలు అనగా దేవుని సేవకులు. దేవదూతలు స్త్రీతో మాట్లాడుతున్నారు. విశ్వాసులకు మొదట సేవకుల యొక్క ప్రత్యక్షత, సంఘముయొక్క ప్రత్యక్షత, పునరుత్థానము యొక్క శక్తిని నీవు సేవకుల ద్వారా గుర్తించినప్పుడే నీవు తర్వాత కలిగే ప్రత్యక్షతను గ్రహింపగలుగుతావు. సేవకులను గురించి తెలియని వారికి సంఘాన్ని గురించి, దేవుని గురించిన విషయాలు అర్థము కావు. సర్వసమాజం లక్షలు లక్షలుగా విస్తరిస్తారు కాని సమాజాన్ని నడిపించడానికి ఒక మోషే కావాలి. ఆసమాజాన్ని నడిపించడానికి ఎలీషాలాంటివాడు, ఏలియా లాంటివాడు, సమూయేలు లాంటివారు తయారు కావాలి. వీరిని దేవుడు వెదికి వెదికి పట్టుకున్నాడు. దేవదూతలు దేవుని సేవకులకు సాదృష్యం గనుక సంఘానికి మొదట సేవకులను గురించిన ప్రత్యక్షత కలగాలి.

అపోస్తుల కార్యములు 10 అధ్యాయములో కొర్నేలి అనే వ్యక్తి గురించి వ్రాయబడింది. ఇతడు దేవునియందు భయభక్తులు కలిగినవాడు. మీరెప్పుడైనా ధానధర్మాలు చేసారో లేదో కాని ఈ కొర్నేలి మాత్రం ధానధర్మాలు చేసేవాడు. అలాంటి వ్యక్తికి ఒకరోజు దేవదూత కనిపించి ఇలా చెప్పింది- యొప్పేలో ఒక దైవజనుడు వున్నాడు. అతనిపేరు పేతురు. ఆ దైవజనున్ని ఇంటికి పిలిపించుకొని అతని ద్వారా వాక్యం విని బాప్తీస్మం పొందుమని దేవదూత సెలవిచ్చింది. యొప్పేలో ఉన్న పేతురుకి

కూడా కొర్నేలి ఇంటికి వెళ్ళుమని దర్శనం కలిగింది. ఆ దర్శనం ప్రకారంగా యొప్పేలో ఉన్న పేతురు కొర్నెలి ఇంటికి వచ్చాడు. కొర్నేలి ఇంట్లో ప్రసంగించాడు. ఇంటివారందరికి బాప్తీస్మం ఇచ్చాడు. ఇప్పుడు కొర్నేలికి కలిగిన ప్రత్యక్షత ఏమిటంటే సేవకులను గురించిన ప్రత్యక్షత కలిగింది. కొర్నేలికి యొప్పేలో ఉన్న పేతురును పిలిపించుకొని వాక్యం విను, పరిశుద్ధాత్మను పొందు, రాకడకు సిద్ధపడు అని దర్శనం కలిగింది. దేవదూతలు ప్రసంగాలు చేయవు, పాటలుపాడవు, అద్భుతాలు చేయవు. ఈ పనులన్ని సేవకుడే చేయాలి గనుక నిజమైన దైవజనులు ఎవరో ఈ అంత్యదినాలలో నీవు గుర్తించగలిగే దర్శనం నీకు రావాలి.

ప్రియమైన దేవుని బిడ్డలారా, ఆ స్త్రీ ఎలాగైతే మొదటి ప్రత్యక్షత చూసిందో తర్వాత రెండవ ప్రత్యక్షత చూచినట్లుగా దేవుని ప్రజలమైన మనమందరం కూడా దేవుని దర్శనం చూడాలి. నీకు దర్శనం కలగాలి. ప్రభువును కళ్ళారా చూడగలిగిన ధన్యత, ప్రభువుతో రబ్బూని అని పిలువగల కృప కలిగి ఉండాలి. ఎప్పుడైనా ఈ కళ్ళతో యేసయ్య దర్శనాన్ని చూసావా? ఎందుకు చూడకూడదు? తప్పనిసరిగా ప్రతిఒక్కరు యేసయ్య దర్శనం చూడాలి. నీవు వట్టిగానే మందిరానికి వెళ్తావు, తిరిగి వట్టి చేతులతోనే ఇంటికి వస్తావు. ఎంతకాలం దేవుని దర్శనం లేకుండా జీవిస్తారు? నీవు ఎప్పుడైతే దేవుని దర్శనాన్ని చూస్తావో అప్పుడు నీ జీవితమంతా మారిపోతుంది.

**"కాబట్టి అగ్రిప్పరాజ, ఆకాశమునుండి కలిగిన ఆ దర్శనమునకు నేను అవిధేయుడను కాక"**

**(అపో 26:18)**

ఇక్కడ దర్శనం అపో పౌలుకు కలిగింది. గనుక ఆ దర్శనానికి పౌలు విధేయుడు అయ్యాడు. దర్శనం ఎవరికైతే ఉంటుందో వారు విధేయులు అవుతారు. దర్శనం లేనివారు అవిధేయులై యుంటారు. దర్శనం లేని సంఘమైనా, విశ్వాసులైనా దేవునికి అవిధేయులుగానే జీవిస్తారు. దర్శనం కలిగిన సంఘం విశ్వాసులు విధేయులుగా జీవిస్తారు. సేవకులకు విధేయులై, దేవునికి విధేయులై, పెద్దలకు, విశ్వాసులకు విధేయులై జీవిస్తారు. పిలాతుముందు యేసుప్రభువు ఎలాంటి అధికారం చలాయించలేదు పిలాతును చేసింది యేసుప్రభువే. చట్టాలు ఆయనవే, శాసనాలు ఆయనవే అయినా నన్ను సిలువకు అప్పగిస్తావా? అని ఏమి మాట్లాడలేదు. వధకు తేబడిన గొర్రెపిల్లవలె పిలాతు ముందు తలదించి విధేయుడైయ్యాడు. చంపమీదకొట్టి నిన్ను కొట్టింది ఎవరో ప్రవచించు అని ఇంకా అనేకరకాలైన అవమానపు పనులు చేసారు. అయినా యేసయ్య విధేయునిగానే ఉన్నాడు. ఎందుకంటే ఆయన తండ్రిచిత్తం చేయాలనే దర్శనం కలిగినవాడు.

ప్రియమైన దైవజనాంగమా! నీకు దర్శనం ఉంటే దేవునికి సంఘానికి విధేయునిగా ఉంటావు. విధేయతగల విశ్వాసిగా వుంటావు. అందుకే నీకు దర్శనం కావాలి. ఏవేవో పనికిరాని దర్శనాలు కలలు కంటున్నావు. వాటిని వదిలిపెట్టి మగ్ధలేనె మరియకు కలిగిన ప్రత్యక్షత నీకు కలగాలి. విధేయత గల పిల్లలైయుండాలి.

**"అతనికి ఆ దర్శనము కలిగినప్పుడు వారికి సువార్త ప్రకటించుటకు దేవుడు మమ్మును పిలిచియున్నాడని నిశ్చయించుకొని వెంటనే మాసిదోనియకు బయలు దేరుటకు యత్నము చేసితిమి"**

**(అపో16:10).**

దర్శనము ద్వారా వారు ఒకప్రాంతానికి సేవకు వెళ్ళారు. దర్శనం గలవారిని దేవుడు నడిపిస్తాడు. ఈరోజు ఎలా నడవాలో నీకు తెలియకపోవచ్చు! నీ జీవితములో ఎన్నో ఒడుదొడుగులు ఉన్నాయి. ఫలభరితంగా నీ జీవితం మారలేదు కారణం నీవు ఎలా నడవాలో నీకు తెలియదు. నిన్ను నడిపించేవారు యేసయ్యే ఆయనే నిన్ను నడిపించాలి. ఈనెలంతా, సంవత్సరమంతా, జీవితకాలమంతా యేసుప్రభువే నడిపించాలి. ఆయన దర్శనమిచ్చి నిన్ను నడిపించునుగాక.

**"మోషే చూచి ఆదర్శనమునకు ఆశ్చర్యపడి దాని నిదానించి చూచుటకు దగ్గరకు రాగా"**

**(అపో 7:31).**

మోషే ఆ దర్శనమును చూచి ఆశ్చర్యపడి ఆ దర్శనానికి విధేయుడై ఇశ్రాయేలు ప్రజలను 40 సంవత్సరములు కానాను మార్గములో నడిపించాడు. నీకు దర్శనాలు ఆశ్చర్యపడేరీతిలో రావాలి. మోషే దేవుడు తనకిచ్చిన దర్శనమును బట్టి సుఖభోగములను అనుభవించుట కంటే దేవుని ప్రజలతో శ్రమలను అనుభవించడమే మేలని యెంచుకున్నాడు. దర్శనానికి విధేయుడైన మోషే 40సం॥లు గొర్రెలు కాయుటకు ముందుకు వచ్చాడు. దర్శనానికి విధేయుడైన మోషే ఫరో కుమార్తె యొక్క కుమారుడు అనిపించుకొనుటకు ఇష్టపడలేదు. దర్శనం కలిగిన మోషేకు శ్రమలు అనుభవిస్తున్న తన ప్రజలపై ప్రేమ పొంగివచ్చింది. తెలియని భారం అతనిని ఆవరించింది. దర్శనం కలిగిన మోషే కానాను మార్గంలో ప్రజలద్వారా వచ్చే సణుగులు భరించగలిగాడు.

ప్రియమైన దైవజనాంగమా! దర్శనం కలిగిన వానికి సుఖబోగాలమీద మనస్సు ఉండదు. వారు ఎంతటివారైనా గర్వపడరు. నశించిపోతున్న ఆత్మల గురించి భారం వుంటుంది. దర్శనం గలవారు పావురం వలె దివారాత్రులు ఆత్మల రక్షణ కొరకై మూల్గుతూ వుంటారు. దేవునికోసం ఎన్ని నిందలు అవమానాలైనా భరిస్తారు. దర్శనం కలిగిన వ్యక్తికి దేవుడు సహాయకునిగా వుండి నడిపిస్తాడు. అతని పక్షమున దేవుడు ఉంటాడు. అతనిద్వారా అనేకమైన అద్భుతములు జరిగిస్తాడు. దర్శనం కలిగిన మోషేను దేవుడు గొప్ప చేసాడు. అదే విధంగా దర్శనం కలిగిన వ్యక్తిని దేవుడు గొప్ప చేస్తాడు.

ఆ దర్శన వరం నీకు వుంటే ప్రతిరోజు మోషేతో మాట్లాడిన దేవుడు నీతోకూడా ముఖాముఖిగా మాట్లాడతాడు.

**"దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుడుండెను. ప్రభువు దర్శనమందు- అననీయ, అని అతనిని పిలువగా" (అపో 9:10)**

మోషేకు దర్శనం కలిగింది, అననీయకు దర్శనం కలిగింది, పౌలుకు దర్శనం కలిగింది. సమూయేలుకు దర్శనం కలిగింది. మగ్ధలేనే మరియకు దర్శనం కలిగింది. ఈరోజు సంఘస్థులమైన మనం కూడా సిలువ దర్శనం చూడాలి. దర్శనం చూసిన సౌలు పౌలుగా మారినట్లు నీవు ఎంతటి ఘనుడవైనా, ఎంతటి బలవంతుడవైనా విధేయుడవు కాకతప్పదు.

ఈనాటి సంఘానికి సిలువ దర్శనం కలగాలి. సిలువలో ఉన్న త్యాగం, సిలువలో ఉన్న తగ్గింపు, సిలువలో ఉన్న శ్రమలు, సిలువలో ఉన్న ధీనత్వం, సిలువలో ఉన్న విధేయత నిన్ను దీనునిగా దీనురాలిగా మారుస్తుంది. ఆ సిలువ దర్శనం లేకనే భార్యాభర్తల మధ్యలో గొడవ, అత్తకోడళ్ళ మధ్య, అన్నాతమ్ముళ్ళ మధ్య ఇరుగుపొరుగు వారి మధ్య, తల్లిదండ్రులు పిల్లలమధ్య మనస్పర్ధలు అసమాధానం, కక్షలకు, హత్యలకు దారితీస్తుంది. అదే సిలువ దర్శనం నీకు వుంటే ఎంతటి శిలలాంటి నీ హృదయమైనా కరిగించే శక్తి ఆ సిలువకు వుంది. కావున ప్రతి ఒక్కరికి ఆ సిలువ దర్శనం కలుగునుగాక. దర్శనం గల విశ్వాసులుగా ప్రభువుకి విధేయులమై ప్రభువు మార్గములో నడవటం ద్వారా మన కుటుంబాలు ఆశీర్వదింపబడతాయి. అందుకే ఈ కడవరి దినములలో ప్రతిఒక్కరు ప్రభువు దర్శనం చూడాలి. ప్రభువు నీతో మాట్లాడాలి. నామకార్ధభక్తి అందరు చేస్తారు. కొలిమిలో పుటము వేయబడుతున్న బంగారమువలె ఒకశ్రేష్టమైన స్వచ్ఛమైన భక్తి చేయాలి. భక్తి చేస్తున్నప్పుడు నీకు ఒక దర్శనం కలుగుతుంది. ఆదర్శనం నిన్ను విధేయునిగా చేసి నిన్ను దేవుని మార్గములో నడిపించి పరమకానాను చేరుస్తుంది. దర్శనం నీకు లేకపోతే నిన్ను నడిపించేది ఎవరు? దర్శనం లేకపోతే నీవు ఇష్టమువచ్చినట్లు నడుస్తావు చివరికి పథనమైపోతావు. అలాకాదు దర్శనమే నిన్ను నడిపించాలి. దర్శనం ఒకమనిషిని ఒక సరియైన పద్ధతిలో నడిపిస్తుంది. మన పితరులను నడిపించింది దర్శనమే, ఈరోజు మనలను నడిపించేది కూడా దర్శనమే. ఈరోజు నీవు కూడా ఆ దర్శనము నాకు కావాలని ప్రార్థించు, కన్నీరు కార్చు, దేవుడు తప్పక నిన్ను దర్శిస్తాడు. దర్శనం కలిగి జీవించినప్పుడు దేవుడు మన కుటుంబాలను ఆశీర్వదిస్తాడు. అలాంటి దైవికమైన దర్శనం ప్రతిఒక్కరికి కలుగునుగాక. దేవుడు మిమ్ములను ఈ దర్శనపు అనుభవాలలో నడిపించునుగాకా!! ఆమెన్.

నిస్సీ

# బైబిల్ సెమినార్

## 2017 జూలై 1వ తేదీ నుండి
## 31 వ తేది వరకు

## స్థలము : నిస్సీ ప్రార్థనా మందిరము
## నిర్మల్

భోదించువారు:

# పరిశుద్ధాత్మ దేవుడు

☞ సేవా దర్శనం కలిగి యున్నారా? ఆత్మలపట్ల భారము కలిగియున్నారా? దేవుని పిలుపు కలిగి దేవుని సేవ ఎలా చేయాలో తెలియక బాధపడుచున్నారా? అపోస్తలుల సేవా విధానాలు తెలియక, సంఘాన్ని కట్టే విధానం తెలియక దర్శనం పిలుపు కలిగి కూడా అభివృద్ధి చెందలేక పోతున్నారా ?

☞ **అయితే రండి! ఈ నిస్సీ బైబిల్ సెమినార్‌లో పాల్గొనండి!!** అన్ని విషయాలు ఆయా తరగతులలో బోధించబడతాయి. అనుభవజ్ఞులైన దైవజనులు అపోస్తలుల చేత నిర్వహింపబడును. **తప్పక పాల్గొనండి!!!**

రిజిస్ట్రేషన్ ఫీజు రూ 500/- మాత్రమే

వివరములకు మరియు అప్లికేషన్ ఫారములకు సంప్రదించవలసిన మా చిరునామా

## నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీ నగర్, నిర్మల్ జిల్లా

**www.nissiministries.co.in**

**cell:9390011485, 7702348500**

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ NEW

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేపు వాడు
15. షిత్తీము లోయ 1
16. షిత్తీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమునైయున్నారు

## మా పుస్తక ప్రచురణలు

1. క్రైస్తవ కుటుంబం
2. నిస్సీ వర్తమానాలు
3. బ్రతుకు బ్రతుకుగా మారుట

## పస్రంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీన మనస్సు తో చేసిన ప్రార్ధన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని, పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం.
మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2012-14
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6
Shastrinagar, Nirmal Dist. Pin: 504 106

Edited Printed & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6
Shastrinagar, Nirmal Dist. Pin: 504 106